# ప్రబంధ కవులలో పింగళి ప్రత్యేకత

**డా॥ ఎన్. ఎం. తారకేశ్వర్,**
యం.ఏ., పిహెచ్.డి., యం.ఇ.డి.,
ఆంధ్రోపన్యాసకులు, ప్రిన్సిపాల్,
యస్.డి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల,
ముదిగుబ్బ, అనంతపురం జిల్లా.
చరవాణి : 92478 23811.
email : tharak1873@gmail.com.



ప్రబంధం ఒక విశిష్టమైన వాఙ్మయశాఖ, ఆంధ్రసాహిత్యంలో అధిక ప్రాముఖ్యం వుంది. ప్రబంధ శబ్దం సంస్కృతంలో మొదట దృశ్యకావ్యాలకు, తరువాత గద్యరచనలైన కథాకావ్యాలకు అనుకూలమైనది. క్రీ॥పూర్వం 5వ శతాబ్దానికి పూర్వమే ప్రబంధ శబ్దం వాడుకలో వుంది. ఈ పదాన్ని కావ్య సామాన్యార్థంలో ఉపయోగించాడు. 'బధ్' ధాతువు ననుసరించి నిబద్ధ రచన మనే అర్థంలో ఇది వ్యాప్తి పొందుతూ వచ్చింది. మొత్తం మీద ప్రకృష్టమైన 'బంధం' కలది ప్రబంధమని పిలువబడినది. వస్తు భేదం వలన పర్యాయ బంధం, అఖ్యాయిక, కథ అనే మూడు ప్రత్యేక కావ్య బేధాలుగా అంగీకరించబడి ప్రబంధనామంచే వ్యవహరింపబడటం వలన ప్రబంధం అనేది 'సర్వగ్రంథ సామాన్య వాచి' అనే సందేహం కలుగుతున్నది.

ప్రబంధమనే పదాన్ని మొదట నన్నెచోడుడు ఉపయోగించాడు. తిక్కన భారతాన్ని ప్రబంధ మండలిగా పేర్కొన్నాడు. ఎఱ్ఱనకు ప్రబంధ పరమేశ్వరుడు అనే బిరుదు. నేటి కాలంలో వేటూరు ప్రభాకర శాస్త్రి పురాణాలను అరణ్యాలతో, ప్రబంధాలను ఉద్యానవనాలు అని పోల్చిచెప్పారు.

**ప్రబంధ లక్షణాలు :** తెలుగుభాష ప్రబంధ లక్షణాలను సంపూర్ణంగా వివరించినవారు చాలా అరుదుగా వున్నారని చెప్పవచ్చు. అందుచేత ప్రత్యేక గ్రంథంలో భాష వెలువడానికి అవకాశం లేకుండా పోయింది. ప్రబంధం అనే పేరుతో వెలువడిన గ్రంథాలను ఆధారంగా చేసుకొని వానిలోని సామాన్య లక్షణాలను క్రోడికరిస్తే ప్రబంధ లక్షణాలని కొంతవరకు తీసుకోవటానికి వీలవుతంది.

రాయలయుగానికి పూర్వం ప్రబంధాలు వున్నా వాటికి, వీటికి భేదం కనిపిస్తుంది. బ్రంధాలలో ఏకనాయకాశ్రయత్వం వుంటుంది. వస్త్వైక్యం లోపించరాదు, ఇతి వృత్తానికి నాయికానాయకులు ఆలంబనాలు, ధీరోదాత్తుడైన నాయకుడు, స్వీయనాయిక వుండాలి కథలో ఏకత్వం భాషించుట వస్త్వైక్యం అనబడుతుంది.

కథా భాగాలు, కార్యకరణ సంబంధాన్ని పరస్పరం ఒకదానితో ఒకటి పొందికను కలిగివుండాలి.

వర్ణనలకు ప్రబంధాలలో మిక్కిలి ప్రాచుర్యం వుంది. ఈ వర్ణలలో కవి సమయాలు ఉంటాయి అనగా కవి స్వయంగా భావించి చేసిన వర్ణనలే కవి సమయాలు **ఉదా:** చకోర పక్షులు వెన్నెల నుతాగడం, 'స్త్రీలది హంస నడక'.

చిన్న వృత్తాంతాన్ని తీసుకొని అతి రమనీయంగా వర్ణంచి, ప్రబంధంలోని వర్ణనలు కథాగతిని పెంచేవిగా వుంటాయి. వర్ణించబడిన వస్తువు స్పష్టమైన రూపంలో పాఠకుల కళ్లకు రూపుకట్టాలి. కేవలం పాడిత్యప్రకర్షకై వర్ణనలను ప్రయోగించరాదు. అంగాంగ వర్ణనం కంటే వస్తువు యొక్క రూపం సమగ్రంగా పాఠకుల స్మృతి పథలో మెదలేట్లు వర్ణంచటం ఉత్తమం.

వస్తు వర్ణనంలో సజీవ ప్రకృతి, నిర్జీవ ప్రకృతి అని రెండు విధాలైన వర్ణనలు గోచరిస్తాయి. ఈ సజీవ ప్రకృతి వర్ణనంలో మానవ ప్రకృతి వర్ణనం, మానవేతర ప్రకృతి వర్ణనం కలవు. వస్తు గుణ వర్ణనం అనగా తత్త్వ విచారముచే మనోగతుల వివిధ భావ పరివర్తనాలను వ్యక్తం చేయటం అని అర్థం. అలంకారికమైన శైలి ప్రబంధ కవులకు ప్రాణంతో సమానం. ప్రబంధాలందు శృంగార రసం ప్రధానం. తక్కినవి ఆయా సందర్భానుసారంగా ఉపయుక్తములగు చుండును. "పురాణేతిహసములోని ఉపాఖ్యానములను చేపట్టి స్వకపోల కల్పనలచే దాని పెంపుజేసి అష్టాదశ వర్ణనలందు చొప్పించి, రసాభి వ్యక్తికిని, పాత్ర చిత్రమునకు నెక్కువ ప్రాధాన్యతను మొసంగి, శబ్ధార్థాలంకార సహింతంగా సాగించిన రచనను ప్రబంధమనినారు" అని పేర్కొన్నారు.

**కవిపరిచయం:** సూరన నియోగిబ్రహ్మణుడు, గౌతమ గోత్రీయుడు, అపస్థంబ సూత్రడు, అమరనామాత్యుని పుత్రునిగా జన్మించెను. ఇతని పూర్వీకులలో గోకనామాత్యుడు 'పింగళి'యను గ్రామంలో నివసించుటచే సూరనకు పింగళి అను వంశ నామంగా ఏర్పడినది. 16వ శతాబ్దంన శ్రీకృష్ణదేవరాయుల సాహిత్యసభమండపమైన భువనవిజయం నందు అష్టదిగ్గజకవులలో ఒక ప్రత్యేక కవిగా పేరుగాంచినవారు పింగళి సూరన గారు.

వాల్మికి రామాయణంలో శ్రీరాముని వైభవయును వర్ణించిన నన్నివేశములను మన పింగళి నూరణ గారి కళాపూర్ణోదయంలో ఉదయించినట్లుగా తన కవితా విశిష్ట్యాన్ని తెలిపిన తీరు అద్వితీయం

అనిర్వచనీయం. పింగళి గారి రచనలలో గమనించదగిన కవితా రీతులు ప్రబంధ కవులలో ఎవరిలోనూ కనపడని ప్రతిభా, భావన శక్తియూ, సందర్భశుద్ధి పాత్రోచిత పద్య రచన ఇవి వీరి ప్రసిద్ధ ప్రజ్ఞా పాఠవాలు. భావగాంభీరత, భారతను నూతన పద్ధతులలో జోడించుట, కాల దోషములను పూర్ణముగా లేకుండ చేయుట వీరి రచన శైలికి ప్రత్యేక నిదర్శనం కళాపూర్ణోదయం.

మన  సూర్యనార్యుడు కళా పూర్ణోదయంన అన్ని రసములకు స్థానం ఏర్పరుచు కోరిక కలవారై తన కథయందు విశాలమైన కల్పితాలను కథకు అమర్చుచూ అన్ని రసాలను అద్వితీయంగా పండిస్తాడు. ఉదా:- ఒక నాయిక నాయకుడు ఉద్యానమున వంటరిగా ఉన్నప్పడు అందరికి తోచే రసం శృంగార రసం కానీ పింగళి గారు వీరిద్దరి మధ్య నవరసాలను పండించే కల్పితకథకు నిదర్శనం కళాపూర్ణోదయం ఈ విషయం పై కట్టమంచి రామలింగారెడ్డి గారు తన కవిత్త్వతత్త్వ విచారంలో ఒక వైపు చురకను అంటిస్తూ మరోకవైపు సద్విమర్శ చేశారు. (కవిత్వతత్త్వ విచార గ్రంథం మూడవ ప్రకరణం నందు).

కల్పనా సామర్థ్య విషయంలోకవిబ్రహ్మ తిక్కనార్యులను మించిన ప్రతిభను కనబరుచుటలో పింగళికి సాటి మరి ఎవరు లేరు అనుటలో అతిశయోక్తి లేదు. ప్రబంధకవుల సహవాసములైన వర్ణనాశక్తి , కథాకల్పనాశక్తి, సందర్భానుసార సంధానము తెచ్చు ప్రతిభ. వీటితో పాటు భావన శక్తికి తోడు భాషా శక్తి కలవాడై సర్వకవితా లక్షణ సంపన్నడై కవిత్వము నందు భవ్యమైన భావము, భాష, రెండునూ కలిపి మెరయవలయుట నిత్య సత్యం. ఇదే సూర్యనార్య కల్పనా సామర్థ్య రహస్యం.

“ చలువగల వెన్నెలలు చెలువునకు సౌరభము కలిగిన నూ సౌరభము జలువయుదలిర్పలం”

ఈ సుకవి పలుకులకునించెన్ భావము శైలిని మించినదా, శైలి భావమును మించినదా ! అని తెలుసుకొనుటకు అగ్రగన్య పద్యాములలో ఇది ఒకటి.

చిత్రకవిత్యవర్ణనలో శ్రీరామ స్తోత్రములనోకటి రాసి మనికందరునికి జిహ్వకు అందించినాడా అన్నట్లు శబ్దచిత్రములను సంగటించాడు. అలాగే వర్ణణములకు పాత్రలను మూలము చేయుటలో కథతో మిళితమైన చిత్ర వర్ణణను గావించెను. ఉదా:- ప్రభావతి ప్రద్యుమ్నమునందు శ్రీకృష్ణని యజ్ఞమును అనిష్టవృత్తాంతముగా ప్రారాభించి కార్యసాధనచేయుటలో దైత్యరాజు అనుమతి లేకుండా ద్వారకలోకి ప్రవేశము వలదు అని చెప్పుతూ ప్రద్యుమ్న్ని ప్రవేశపెట్టడం శ్రీకృష్ణున్ని యజ్ఞనంలో

అతనిని బద్రపరిచి బ్రహ్మను వటువులకు వాగ్వవాదామునకు చిత్ర వర్ణణ గావించారు.

శైలిలో శ్లేషకవిగా మారిన సూరన కళాపూర్ణోదయంలో అలంకార శాస్త్రములందు బహుభక్తి కలవాడిగా అర్ధాలంకారమలు శబ్ధాలంకారమును అవశ్యానుష్టేయములుగా భావించినట్లు చెప్పబడింది. భావ గంభీరత, వాక్ సరణి సూర్యనార్యుని రచనా పరినామములో ఎక్కుగా కనబడుతాయి. అలాగే రాఘవ పాండవీయం కావ్యమును శ్లేషముతో ప్రారంభించి ప్రభావతీ ప్రద్యుమ్నం నందు శ్లేషకవిత్వం వచ్చునో రాదో అనునంత సంసయాన్ని కలిగించిన రచన శైలి మన సూరనది.

***ముగింపు :*** సూర్యనారాయుని కావ్యాలు స్వకపోల కల్పితాలే నా లేక మూలంములు యందేనా కలవా ? అనే సంసయానికి సమాదానంగా ప్రసిద్దాంద్రా విమర్శకులు అనేక పరిశోదనలు సలిపి ఫలితాలను రాశిపోసిరి. కాలం గడుస్తున్న కొలది కళాపూర్ణోదయ ఘట్టములతో దౌల్యమును పొందిన ప్రాచీనాంద్రా సంస్కృత సాహిత్యములోని సన్నివేశాలు సూరన సత్‌కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతూనే వున్నాయి. ఇందుకు సాక్షము వాల్మికి రచన అయిన అద్భుత రామాయణ గ్రంథ ప్రభావమే అని చెప్పవచ్చు. అఖండ శ్లేషకవిగా, వర్ణనలో, శైలిలో భాషలో, భావంలో పాత్ర చిత్రనలో సందర్భ సమయానుకూలంగా అద్భుత కల్పనా కథలను సృష్టించడంలో కథబ్రహ్మగా మారిన మన సూర్యనార్యులు.

**ఆధార గ్రంధాలు :**

1. కవిత్వతత్వ విచారం. కట్టమంచి రామలింగారెడ్డి 1941 ప్రథమ ముద్రన
2. భారతీమాస పత్రి - సెప్టెంబర్ 1975
3. కళాపూర్ణోదయం- 1910- వానిళ్ళ ముద్రన